


## నేను పాపము చేసితిని అని ఒప్పుకున్నవారు

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక !**

**ఆది నుండి నరుడు తాను పాపము చేయటం లేదు అని , తన క్రియలన్నియు సత్యమైనవని, యదార్థమైనవని తలంచుచున్నాడు. కాని ప్రతి నరుడు ఏదోఒక సందర్భములో పాపము చేస్తూ వస్తున్నాడు . మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల .......................?**

**1 యోహాను 1:8 -** మనము పాపములేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్య ముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

మనిషి చేసిన పాపము ద్వారా మరణము లోకము లోనికి ప్రవేశించింది అని లేఖనాలు స్పష్టముగా వివరించుచున్నవి .

రోమా 5:12 - ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.

**మరణించవలసిన మనలందరిని జీవములోనికి నడిపించడానికి ఒకరు కావాలి .....అయన** క్రీస్తు

హెబ్రీ 4 : 15 ఆయన పాపము లేనివాడుగా ఉండెను.

**2 కొరింథీయులకు 5:21 -** ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగాచేసెను.

**అయితే మనము ఏమి చేయాలి ?** మనము పాపము చేసాము అని నిజముగా ఒప్పుకోవాలి .ఇక్కడ నిజముగా అని ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే .............మనము నోటితో ఒప్పుకుంటున్నామో లేదా హృదయముతో ఒప్పుకుంటున్నామో....... పరిశీలించుకోవాలి .




**అయితే నేను పాపము చేసితిని అని నోటితో  ఒప్పుకున్నవారిని .......ఈ క్రింది భాగములో చూద్దాం !**

### ఫరో

Exodus(నిర్గమకాండము) 9:27 - ఇది చూడగా **ఫరో మోషే అహరోనులను పిలువనంపినేను ఈసారి పాపముచేసియున్నాను**; యెహోవా న్యాయవంతుడు, నేనును నా జనులును దుర్మార్గులము;

### ఆకాను

Joshua(యెహోషువ) 7:20 - **ఆకాను యెహోషువతో ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు విరోధముగా నేను పాపము చేసినది నిజము.**

### బిలాము

Numbers(సంఖ్యాకాండము) 22:34 - **అందుకు బిలాము నేను పాపముచేసితిని**; నీవు నాకు ఎదురుగా త్రోవలో నిలుచుట నాకు తెలిసినది కాదు. కాబట్టి యీ పని నీ దృష్టికి చెడ్డదైతే నేను వెనుకకు వెళ్లెదనని యెహోవా దూతతో చెప్పగా

### సౌలు

1 Samuel(మొదటి సమూయేలు) 15:30 - **అందుకు సౌలు-నేను పాపము చేసితిని**, అయినను నాజనుల పెద్దలయెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నన్ను ఘనపరచిన యెహోవాకు మ్రొక్కుటకై నేను పోగా నాతో కూడ తిరిగి రమ్మని అతనిని వేడుకొనినందున.

### ఇస్కరియోతు

Matthew(మత్తయి సువార్త) 27:4 - **నేను(ఇస్కరియోతు) నిరపరాధరక్తమును(అనేక ప్రాచీన ప్రతులలో-నీతిమంతుని రక్తమును అని పాఠాంతరము) అప్పగించి పాపము చేసితినని చెప్పెను.** వారుదానితో మాకేమి? నీవే చూచుకొనుమని చెప్పగా

**పై వారందరు తప్పు చేసామని ఒప్పుకున్నారు ,అది నిజమైన పశ్చాతాపము తో కూడుకున్నది కాదు .పాపము ఒప్పుకున్నంత మాత్రాన క్షమాపణ రాదు ,ఆపాపము విడిచిపెట్టాలి .**




## నిజమైన ఒప్పుకోలు :

**దావీదు**

2 Samuel(రెండవ సమూయేలు) 12:13 - **నేను పాపముచేసితినని దావీదు నాతానుతో అనగా**
నాతాను-నీవు చావకుండునట్లు యెహోవా నీ పాపమును పరిహరించెను.

**తప్పిపోయిన కుమారుడు**

Luke(లూకా సువార్త) 15:18 - **(తప్పిపోయిన కుమారుడు) నేను లేచి నా తండ్రియొద్దకు వెళ్లి-తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని;**

పాపము చేసిన వారు ఆ పాపము పరలోకానికి విరుద్ధముగా చేస్తున్నారని గుర్తించాలి . **దానిని విడిచి తండ్రి ఇంటికి (మందిరానికి ) వచ్చి పరిశుద్ధజీవితమును ప్రారంభించి కొనసాగించాలి .**

పైన చెప్పబడిన రీతిగా చాలా మంది పాపము చేసాము అని ఒప్పుకున్నప్పటికీ .......దావీదు మరియు తప్పిపోయిన కుమారుడు మాత్రమే తిరిగి దేవుని కృపకు పాత్రులు కాగలిగినారు .

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

1 యోహాను 1:8

**మనము కూడా దావీదు లాగా నిజముగా దేవుని ఎదుట పాపము చేసాము అని ఒప్పుకుని, విడిచిపెట్టుకుందాం.**

కీర్తన 51 ధ్యానించినట్లయితే దావీదు ఒప్పుకున్న విధానం మనకు అర్థమవుతుంది...

